# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)

**కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ- 520002.**

**ప్రచురణార్థము**

**తేదీ: 15.11.2024**

# రాజధాని రైతు సమస్యలు శీఘ్ర పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే

## * ప్రత్యేక డ్యాష్ బోర్డు ఏర్పాటు

## * ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ శ్రీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్

రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యలకు గ్రీవెన్స్ డే సత్వర పరిష్కారం చూపుతుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ) కమిషనర్ శ్రీ కాటంనేని భాస్కర్ ఐఏఎస్ వారి ఆదేశాల ప్రకారం సంస్థ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారి నేతృత్వంలో సెప్టెంబర్ 20వ తేదీన గ్రీవెన్స్ డే ఏర్పాటు చేయటం జరిగింది. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అమరావతి రైతుల సౌకర్యార్థం దీనిని నిర్వహిస్తున్నారు. ఎప్పటి నుంచో అపరిష్కృతంగా ఉన్న రాజధాని రైతులు అమరావతి గ్రామాల నుంచి తరలివచ్చి ఇక్కడ వారి సమస్యలను అధికారులకు విన్నవించుకొని అక్కడికక్కడే పరిష్కరించుకుంటున్నారు. ఎంతటి క్లిష్టతరమైన సమస్య అయినా సరే ఆరోజే పరిష్కరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంకా పెద్ద సమస్య అయితే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దానిని 15 రోజుల్లో పరిష్కరించేందుకు కృషిచేస్తున్నారు. అదే విధంగా రైతులకు కలిగిన పలు సందేహాలను సైతం నివృతి చేస్తున్నారు. అదనపు కమిషనర్ వారితో పాటు రాజధాని భూ వ్యవహారాలకు సంబంధించిన డిప్యూటీ కలెక్టర్లు, డెవెలప్మెంట్ ప్రమోషన్, ప్రణాళిక, సోషల్ డెవెలప్మెంట్‌తో పాటు స్థానిక రెవెన్యూ అధికారుల వేదికగా రైతుల సమస్యలు పరిష్కరింపబడుతున్నాయి.

అమరావతి రైతులు గ్రీవెన్స్ డేలో విన్నవించిన సమస్యలకు అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ వారు ప్రత్యేక బృందాన్ని నెలకొల్పి ఒక డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేశారు. గ్రీవెన్స్ డేతో పాటు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలు ఈ బృందం తీసుకొని వాటిని పరిష్కరిస్తున్నారు. రోజు వారి వచ్చే సమస్యలు వాటి పరిష్కారం తదితర గణాంకాలను డ్యాష్ బోర్డులో ఎప్పటికప్పుడు పొందుపరుస్తున్నారు. గ్రీవెన్స్ డే ప్రారంభించి ఇప్పటికి 8 వారాలలో..

1. రైతుల నుంచి వచ్చిన సమస్యలు = 740

2. పరిష్కరించినవి = 576

3. పరిష్కరించవలసినవి = 164గా ఉన్నవి.

తాజాగా శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు విశేషంగా పాల్గొని వారి సమస్యలను అదనపు కమిషనర్ వారికి విన్నవించుకున్నారు. ఏపీ సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అదనపు కమిషనర్ వారికి వచ్చిన సమస్యలలో అధిక శాతం అక్కడికక్కడే పరిపాలష్కార మార్గం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ వారు సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## గ్రీవెన్స్ డేలో వచ్చిన సమస్యలు ఇవి:

1. అమరావతిలో భూమి వ్యవహారాలు = 46

2. డెవలప్‌మెంట్ ప్రమోషన్స్ - 1

3. హౌసింగ్ - 1

ఈ గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్ నాయక్, జి.భీమారావు, కె.ఎస్ .భాగ్యరేఖ, డి. హుస్సేన్ సాహెబ్, ఎ.జి. చిన్ని కృష్ణ, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---*---